31వ వసంతంలోకి


చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

మంగళవారం, నవంబర్ 10 , 2026 పేజీలు : 8

కొండగట్టు ఆలయంలో చందన తొలగింపు


- మహా సంప్రోక్షణ కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరణ
- వృద్ధులు, వికలాంగుల కోసం బ్యాటరీ వాహనం ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చురకలు విలేకరి, మల్యాల, నవంబర్ 9: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం లో ప్రతి 60 సంవత్సరాలకు ఒకసారి ఆగమ శాస్త్ర సంప్రదాయాల ప్రకారం మూలవి రాట్టుకు పేరుకుపోయిన చంద నాన్ని తొలగించి, ప్రత్యేక పూజలు, యా గాలు, మహా సంప్రోక్షణ నిర్వహించేం దుకు చేపట్టనున్న కార్యక్రమాలకు సం బంధించిన పోస్టర్‌ను ఆలయ అర్చ కులు, అధికారులు, -మిగతా 2లో

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను

వెంటనే ప్రారంభించాలి



- కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 9: వానాకాలం వరి పంట కోత దశకు చేరుకున్న నేపథ్యంలో ధా న్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌ను కోరారు. సోమవారం జగిత్యాల సమీకృత కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో బి. సత్యప్రసాద్‌ను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే వరి కోతలు ప్రారంభమయ్యాయని తెలిపారు. రైతులు తమ పంటను విక్రయించే సమయంలో మధ్యవర్తులను ఆశ్రయించి మోసపో కుండా ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించాలని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై స్పందించిన కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కొందరు కాళ్లలో కట్టె పెట్టి

అడ్డుకోవాలని చూస్తున్నారు

- కరీంనగర్ ప్రజలారా చిల్లర వేషగాళ్ల ట్రాప్‌లో పడొద్దు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ వెల్లడి
- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి కరీంనగర్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన కేంద్ర మంత్రి





చురకలు ప్రతినిధి, కరీంనగర్, నవంబర్ 09 : కరీంనగర్ ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలనే తపనతో అహర్నిశలు కష్టపడుతుంటే... కొంత మంది తమ కాళ్లలో కట్టెలు పెట్టి అభివృ ద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నా యని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో కరీంనగర్ అభివృ ద్ధిలో భాగంగా కేంద్రం అనేక పనులకు నిధులు మంజూరు చేసినా రాష్ట్ర ప్రభు త్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవ డంతో ఆ నిధులన్నీ మురిగిపోయి అభివృద్ధి ఆగిపోయిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంత కాలంలో డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్క రించలేకపోయిందన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అమృత్ స్కీం కింద రూ.17 కోట్లు, యూసీఎఫ్ స్కీంలో భాగంగా రూ.80 కోట్ల నిధులతో పనులు మొదలు పెడుతున్నామని చెప్పారు. అందులో భాగంగా రూ.17 కోట్లతో టెండర్ పనులను ప్రారంభిస్తే... లేనిపోని వివాదాలు సృష్టించి అడ్డుకోవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ ప్రజలతోపాటు అభివృద్ధిని కాంక్షించే వాళ్లంతా వాస్తవాలు గ్రహించాలని, చిల్లర వేషగాళ్ల ట్రాపులో పడొద్దని కోరారు. ఈరోజు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు, స్థానిక నేతలతో కలిసి కరీంనగర్ లో పలు అభివృద్ధి పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా రాంనగర్ డివిజన్ లో రూ.1.5 కోట్ల వ్యయంతో రూపొందించిన -మిగతా 2లో

లైటింగ్ పేరుతో రూ.1.35 లక్షల వసూళ్లు

- కరెంటు మాత్రం మున్సిపాలిటీదేనా?
- వివాదాస్పదంగా మారిన టపాకాయల దుకాణాల లైటింగ్ వ్యవహారం





జగిత్యాల ప్రతినిధి, నవంబర్ 9 : జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో దీపావళి టపాకాయల దుకాణాల లైటింగ్ వ్యవహారం వివాదం గా మారింది. మున్సిపల్ అనుమతితో ఏర్పాటు చేసిన 30 షాపులకు లైటింగ్ సౌకర్యం కల్పించే బాధ్యతను ప్రైవేట్ కాంట్రాక్టర్ శ్రీ సాయి మానస లైట్ హౌస్ తీసుకుంది. ఒక్కో షాపు నుంచి రూ.4,500 చొప్పున మొత్తం రూ.1.35 లక్షలు వసూలు చేసినట్లు సమాచారం. అయితే నిబంధనల ప్రకారం ప్రైవేట్ కాంట్రాక్టర్ జనరేటర్ ద్వారా విద్యుత్ సరఫరా చేయాల్సి ఉండగా, క్షేత్రస్థా యిలో మున్సిపాలిటీకి చెందిన హైమాస్ట్ లైట్ మీటర్ నుంచే విద్యుత్ వినియోగి స్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ కాంట్రాక్టర్ జనరేటర్ ఎందుకు ఏర్పాటు చేయలేదు? మున్సిపాలిటీ విద్యుత్ వాడుకునేందుకు అనుమతి ఎవరిచ్చారు? ప్రభుత్వ విద్యుత్ ను ప్రైవేటు వ్యక్తికి వాడుకునే అవకాశం ఎలా కల్పించారు? మున్సిపల్ అధికా రుల పర్యవేక్షణ ఏమైందని వ్యాపారులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంపై మున్సిపల్ ఉన్నతాధికారులు విచారణ జరిపి వాస్తవాలు వెల్లడించాలని ప్రజల నుండి డిమాండ్ వినిపిస్తోంది.

మానవీయ కోణంలో ప్రజా సమస్యల పరిష్కారం

- ప్రజావాణి అర్జీల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
- జిల్లా అధికారులు ప్రతివారం టూర్ డైరీ సమర్పించాలి
- 19న ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలి



చురకలు ప్రతినిధి కరీంనగర్, నవంబర్ 09 : ప్రజల సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించి, వాటికి సత్వర పరిష్కారం చూపడమే ప్రజావాణి ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, బాధి తులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. అర్జీల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్ వివరా లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజల కు కచ్చితమైన సమాచారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో వస్తున్న ప్రతి అర్జీకి తప్పనిసరిగా రసీదు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష ప్రజావాణి కార్యక్రమానంతరం పెండింగ్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్షిం చారు. అత్యధిక దరఖాస్తులు పెండిం గ్లో ఉన్న జిల్లా పంచాయతీ, పంచాయ తీ రాజ్, రిజిస్ట్రేషన్, విద్యుత్ శాఖ ఆర్టీసీ ఇరిగేషన్ తదితర శాఖల అధికా రులను దరఖాస్తుల స్థితిని అడిగి తెలు సుకున్నారు. ప్రజావాణి-మిగతా 2లో

రిటైర్డ్ హెచ్ఎం కొత్త మల్లారెడ్డిని పరామర్శించిన రవాణా మంత్రి పొన్నం



చురకలు ప్రతినిధి హుజూరాబాద్ నవంబర్ 9 : సైదాపూర్లో రిటైర్డ్ హెచ్ఎం కొత్త మల్లారెడ్డిని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మున్సిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని,మనోజ్ రావు,పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం మున్సిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని,మంత్రి పొన్నం ప్రభాకర్ను సన్మానించి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సైదాపూర్ సర్పంచ్, మండల అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్ నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మానవీయ కోణంలో ప్రజా సమస్యల పరిష్కారం

మొదటి పేజీ తరువాయి....దరఖాస్తులపై ఎట్టి పరిస్థితులను నిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు.ప్రతి దరఖాస్తు ను క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించి అర్జీదారుకు సమాచారం తెలియజేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కారం చేయలేని అర్జీలు వస్తే దరఖాస్తుదారులకు వివరంగా తెలియజేయాలని పేర్కొన్నారు.సీఎం ప్రజావాణికి సంబంధించిన అన్ని దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ శాఖల వారీగా పెండింగ్ కోర్టు కేసులను పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

4,880 అర్జీలకు పరిష్కారం

2026 మే నుంచి అక్టోబర్ వరకు జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి 5,943 అర్జీలు స్వీకరించగా, వాటిలో 4,880 అర్జీలను పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ కారణాలతో 1,063 అర్జీలు పెండింగ్లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో వెలువడుతున్న ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి ముగిసిన వెంటనే డీపీఆర్వో కార్యాలయం నుంచి మీడియా ప్రతినిధులకు ఫొటోలు సత్వరమే అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి నిర్వహణలో పారదర్శకత, అర్జీల పరిష్కారం, మీడియా సమన్వయానికి ప్రాధాన్యం ఇస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

జిల్లా అధికారులు ప్రతివారం టూర్ డైరీ సమర్పించాలి

అన్ని శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు ప్రతివారం తమ టు డైరీ జిల్లా రెవెన్యూ అధికారికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాబోయే వారంలో నిర్వహించవలసిన పనులపై అడ్వాన్స్ టూర్ ప్రోగ్రాం డైరీ సిద్ధం చేసుకోవాలని, వారం తర్వాత అధికారుల టూర్ డైరీని సమర్పించాలని తెలిపారు. జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహిస్తామని, క్షేత్రస్థాయి సందర్శనలో అధికారులు ప్రజా అవసరాలను సమస్యలను గుర్తించి జిల్లా యంత్రాంగం నిర్వహించి చర్చించాలని తెలిపారు. అంతిమంగా ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా అధికారుల క్షేత్ర సందర్శన ఉండాలని అన్నారు.

19న ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలి

ఈనెల 19న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నిర్మాణం పూర్తయిన వివో గ్రామపంచాయతీ అంగన్వాడి పాఠశాల తరగతి గదులు వంటి ప్రారంభోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోనూ పనులు పూర్తయిన వివిధ భవనాల ప్రారంభోత్సవాలు ఉంటాయని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రారంభోత్సవాలకు సిద్ధమవుతున్న అన్ని భవనాల జాబితాను సంబంధిత మండల అధికారులకు అందజేయాలనిబ ఆదేశించారు. మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు తమ మండలాలు గ్రామాల్లో ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో సందర్శించి పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజావాణికి 92 దరఖాస్తులు

సోమవారం ఐ డి ఓ సి లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 92 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు 19, గృహ నిర్మాణ సంస్థకు 16, కరీంనగర్ ఆర్డిఓ కార్యాలయానికి 12 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి డిఆర్ఓ స్వామి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అందరూ మనోళ్లే..కానీ ఓటేసేది ఎవరికో?

-హుజురాబాద్ క్లబ్ ఎన్నికల్లో విచిత్ర పరిస్థితి
-"ఫ్రెండ్లీ కాంటెస్ట్" మాదిరిగా ఎన్నికలు



(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజూరాబాద్)

హుజురాబాద్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికలు నవంబర్ 15న ఆదివారం రోజు జరగనున్నాయి. నామినేషన్లు వేసిన అభ్యర్థులు ప్రచారాన్ని ప్రారంభించారు. స్థానికంగా ఉన్న క్లబ్ సభ్యులను ఇంటింటికి వెళ్లి కలసి కోట్లు అభ్యర్థిస్తున్నారు. క్లబ్ కు మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు గౌరవ అధ్యక్షునిగా, ఆర్డీవో అధ్యక్షునిగా వ్యవహరిస్తుండగా ప్రధాన కార్యదర్శి పదవి కీలకంగా మారింది. ప్రధాన కార్యదర్శి పదవికి కట్కూరి మల్లారెడ్డి, ముత్య నారాయణరెడ్డి పోటీపడుతున్నారు.ఉపాధ్యక్ష పదవికి పుల్లూరి ప్రభాకర్ రావు, గౌరు సమ్మిరెడ్డి కంకణాల విజయరెడ్డి పోటీపడుతున్నారు.సంయుక్త కార్యదర్శి పదవికి కొమురవెల్లి హరిప్రసాద్, మంద రమేష్ శివనాథని వేణుగోపాల్ పోటీలో ఉన్నారు. కోశాధికారి పదవికి కొండ గణేష్, గర్రెపల్లి శ్రీనివాస్ పోటీలో ఉన్నారు. 9 కార్యవర్గ పోస్టులకు గాను 21 మంది పోటీలో ఉన్నారు. క్లబ్లో 350 మంది వరకు సభ్యులు ఉన్నారు. వీరంతా ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

క్రాస్ ఓటింగ్ భయం

క్లబ్ ఎన్నికల్లో రెండు ప్యానల్ లు పోటీ చేస్తున్నాయి.అయినప్పటికీ పోటీ చేస్తున్న అభ్యర్థులు సభ్యులకు మధ్య ఉన్న "ఫ్రెండ్షిప్"కూడా ప్రభావితం చేయనుంది.దీంతో ప్యానెల్ ప్రాతిపదికనే కాకుండా..క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పదవులను బట్టి ఓటర్లకు ఉన్న సంబంధాన్ని బట్టి ఓట్లు పడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంది. సోషల్ మీడియాలోనూ ప్రచారం చేస్తున్నారు. ప్రత్యేక వాట్సాప్ గ్రూప్లను ఏర్పాటు చేశారు. సభ్యులకు కోటింగ్ పై అవగాహన లేని కారణంగా కొన్ని ఓట్లు చెల్లకుండా కూడా పోయే ప్రమాదం కూడా ఉంది. ప్రాధాన్యత క్రమంలో ఓ లెక్కించనున్నట్టు తెలుస్తోంది.

మోగుతున్న సభ్యుల ఫోన్లు

హుజురాబాద్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో సభ్యుల ఫోన్లు మోగుతున్నాయి. రోజు పోటీ చేస్తున్న అభ్యర్థులు సభ్యులకు ఫోన్ చేసి.. ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఓటర్లకు దగ్గరగా ఉండే మిత్రులతో బంధువులతో కూడా ఫోన్లు చేయిస్తున్నారు. ఒక్కో సభ్యునికి రోజుకు 10కి పైగా ఫోన్లు వస్తున్నాయి. దీంతో ఓటర్లు కూడా అందరూ దగ్గరి వారే కావడంతో ఎవరికి వేయాలో తేల్చుకోలేక అయోమయంలోకి వెళ్తున్నారు. లోపట సీరియస్గా నెట్వర్క్ జరుగుతున్న పటికీ.. బయటికి మాత్రం క్లబ్ ఎన్నిక ఫ్రెండ్లీ మ్యాచ్ను తలపిస్తోంది. అందరూ ప్రముఖులే ఉన్న హుజురాబాద్ క్లబ్ ఎన్నికలు.. రసవత్తరంగా మారాయి.

కొందరు కాళ్లలో కట్ట పెట్టి
అడ్డుకోవాలని చూస్తున్నారు

మొదటి పేజీ తరువాయి.... బాక్స్ టైప్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే.... అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కళ్లు. గతంలో జరిగిన పరిస్థితికి, ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధికి ఉన్న తేడాను గమనించండి. కేంద్రం నుండి నిధులు తేవడంతోపాటు మ్యావింగ్ గ్రాంట్ మంజూరుతో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి విషయంలో సహకరిస్తోంది.డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం అమృత్ స్కీం కింద రూ.17 కోట్లతో పనులకు టెండర్ పనులు స్టార్ట్ అయ్యాయి. యూసీఎఫ్ కింద మరో రూ.80 కోట్లతో ఈ సమస్యను పరిష్కరించబోతున్నం. ఈ పనులకు సంబంధించి టెండర్ ప్రాసెస్ మొదలైన క్రమంలో ఈ అంశాన్ని వివాదస్పదం చేసి ఆ పనులను అడ్డుకునేందుకు కొన్ని శక్తులు పదేపదే కుట్రలు చేస్తున్నాయి. పని చేసే వాళ్ల కాళ్లల్లో కట్టెలు పెడుతూ ఇబ్బంది పెడుతున్నాయి. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు పని చేయరు. ఇప్పుడు మేం చేస్తుంటే అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నాయి. అట్లాంటి వాళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండి బుద్ధి చెప్పాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది. టెండర్ పనుల విషయంలో నిబంధనల ప్రకారం అధికారులు వ్యవహరించాలి.గతంలో కరీంనగర్ మేయర్ గా డి.శంకర్ ఉన్న సమయంలో ప్రతి చోట డెంగ్యూ ఉందంటూ లేనిపోని వివాదాలు సృష్టించి, దుష్ప్రచారం చేసి కరీంనగర్ పేరును చెడగొట్టేందుకు యత్నించారు.దయచేసి చిల్లరగాళ్ల ట్రాపులో పడొద్దు. మేం అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉన్నాం. చిల్లర వేషాల వేసే వాళ్ల గురించి టైం వేస్ట్ చేసుకోవద్దు. ఎందుకంటే మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంవల్ల బీఆర్ఎస్ హయాంలో నిధులు వెనక్కుపోయి అభివృద్ధి ఆగిపోయిన విషయం ప్రజలందరికీ తెలుసు. ఇప్పుడు ఎన్నికల్లేవు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలి. కరీంనగర్ అభివృద్ధి చేయాలని తపనతో పనిచేస్తున్నా. అందులో భాగంగా కరీంనగర్ కార్పొరేషన్ లోని గల్లీగల్లీలో ఇంటర్నల్ రోడ్లను ఏడాదిలో పూర్తి చేయాలని నిర్ణయించాం. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

కొండగట్టు ఆలయంలో చందన తొలగింపు

మొదటి పేజీ తరువాయి....

కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే వృద్ధులు, వికలాంగ భక్తుల సౌకర్యార్థం కొండ దిగువ నుంచి ఆలయం వరకు ఏర్పాటు చేసిన బ్యాటరీ వాహనాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ అధికారులు తీసుకుంటున్న చర్యలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, అర్చకులు, కాంగ్రెస్ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వంతింటి కల నెరవేర్చిన
కాంగ్రెస్ ప్రభుత్వం

చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 9 : ఇల్లులేని ప్రతిఒక్క కుటుంబానికి స్వంత ఇల్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసిందని,ఇళ్లు పూర్తయిన తర్వాత వచ్చిన మొదటి దీపావళి పండుగను లబ్ధిదారులు ఎంతో సంతోషంగా జరుపుకున్నారని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం బహదూర్ఖాన్ పేట్ మరియు దుబ్బపల్లి గ్రామాలలో నరేందర్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి దీపాలు వెలిగించి టపాకాయలు పేల్చి సంబరాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లు లేని ప్రతి కుటుంబానికి స్వంత ఇల్లు కట్టిస్తామని చెప్పి మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంజూరు చేయడం జరిగిందని నిర్మించుకున్న లబ్ధిదారులకు ఇది మొట్టమొదటి దీపావళి పండుగ అని లబ్ధిదారులు ఎంతో సంతోషంగా స్వంత ఇంటిలో పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.

గల్ఫ్ కార్మికుడి సైన్యం కలను నెరవేర్చండి

-సీఎం ప్రవాసీ ప్రజావాణిలో తల్లి విజ్ఞప్తి



చురకలు ప్రతినిధి, జగిత్యాల,నవంబర్ 9 : భారత సైన్యంలో చేరాలన్న తన కుమారుడి కలను నెరవేర్చాలని జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పాతగూడూరుకు చెందిన సుమలత సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఆమె కుమారుడు కోపర్తి అభిలాష్ ప్రస్తుతం అబుదాబిలో ఆల్ఫామెడీ సంస్థలో పనిచేస్తున్నారు. అగ్నివీర్ నియామకంలో భాగంగా నవంబర్ 16న హైదరాబాద్ లో జరిగే ఫిజికల్ టెస్ట్ కు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో నవంబర్ 3న హైదరాబాద్ లో జరిగిన 266వ సీఎం ప్రవాసీ ప్రజావాణిలో సుమలత స్టేట్ నోడల్ ఆఫీసర్ విద్యాసాగర్, ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డిలకు వినతిపత్రం అందజేశారు.దీనిపై స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నవంబర్ 4న జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీంతో మాట్లాడి లేఖ రాశారు. దీంతో జీఏడీ ఎన్నారై విభాగం అబుదాబి ఇండియన్ ఎంబసీకి లేఖ రాయగా,అభిలాష్‌కు రెండు వారాల అత్యవసర సెలవు మంజూరు కోసం యాజమాన్యంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ఎంబసీ తెలిపింది.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



చురకలు విలేకరి,బీర్‌పూర్, నవంబర్ 9 : బీర్‌పూర్ గ్రామానికి చెందిన జూపల్లి రామారావు తల్లి కమల మరణించగా వారి కుటుంబ సభ్యులను సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంట సర్పంచ్ హరీష్, ఆలయ చైర్మన్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ జితేందర్, నాయకులు కృష్ణారావు, రమణారావు, జగన్ మోహన్ రావు, సంపత్, ప్రసాద్, లక్ష్మణ్, సుభాష్, రాజేశం తదితరులున్నారు. నర్సింహులపల్లి గ్రామానికి చెందిన కారోబార్ గొర్ల గోపాల్ భార్య గొర్ల అనిత మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంట సర్పంచ్ సృజనా సుశీన్, ఉప సర్పంచ్ మల్లేశం, వార్డు సభ్యులు శీలం రవి, తాడుక లక్ష్మణ్, రవి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మెరుగు రాజేశం, మాజీ టెంపుల్ చైర్మన్ గొర్ల కేశవులు తదితరులున్నారు.తుంగూర్ గ్రామ సీనియర్ నాయకులు మిట్టపెల్లి గంగన్న తల్లి రామలక్ష్మి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావు, ఉప సర్పంచ్ శీలం లింగన్న,మాజీ సర్పంచ్ పిప్పల గంగారాజు, పాక్స్ చైర్మన్ నవీన్ రావు, మండల అధ్యక్షుడు నారపాక రమేష్, నాయకులు రంగు లక్ష్మణ్, ఆడేపు రవికుమార్ తదితరులున్నారు.

ధరూర్ అభివృద్ధికి ఎంపీ లాడ్స్ నిధులు



చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 9 : జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామంలో కమ్యూనిటీ హాల్, మోతే రెడ్డి సంఘ భవన నిర్మాణానికి ఎంపీ లాడ్స్ నిధులు మంజూరయ్యాయి.నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నిధులతో మంజూరైన ప్రొసీడింగ్ కాపీలను సోమవారం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి గ్రామ ప్రజలకు, సంఘ ప్రతినిధులకు అందజేశారు.గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర నిధులు ఉపయోగపడుతున్నాయని, నిధులు మంజూరు చేసిన ఎంపీ అరవింద్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్బన్ మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదారి అశోక్, పట్టణ అధ్యక్షులు కాశెట్టి తిరుపతి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నరపాక అశోక్, నాయకులు తిరుపతి, దానపనేని నరేష్, సల్ల రమేష్, ఇట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

-ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

-ఇబ్రహింపట్నం ఎంపీడీవో సీహెచ్ గణేష్



చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (09) : ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి,వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం ఇబ్రహింపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించారు.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి ధరకాస్తు పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి మొత్తం రెండు వినతులను అధికారులు స్వీకరించారు. వీటిలో నీటిపారుదల శాఖకు సంబంధించి ఒకటి,వీబీజీ రామ్‌జీ శాఖకు సంబంధించి మరోకటి అందినట్లు ఇబ్రహింపట్నం ఎంపిడిఓ గణేష్ తెలిపారు.స్వీకరించిన వినతులను పరిశీలించి,తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు పంపించారు.ప్రజావాణికి వచ్చే ప్రతి వినతిని అధికారులు బాధ్యతగా స్వీకరించాలని, సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సీహెచ్. గణేష్ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి,నిబంధనల ప్రకారంపరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు.ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బందులు తగ్గించి, స్థానికంగానే సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం దోహదపడుతుందని ఎంపిడిఓ పెర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాసం ప్రారంభం

-ఆలయాల్లో ప్రత్యేక పూజలు

-శివాలయాల్లోఅభిషేకాలు, దీపారాధనలతో ఆధ్యాత్మిక సందడి

-భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



చురకలు విలేకరి ఇబ్రహింపట్నం, నవంబర్ (09) : కార్తీక మాసం ప్రారంభం కావడంతో మండలంలోని ఆలయాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మాసంగా భావించే కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు,అర్చనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. శివకేశవులకు అత్యంత ప్రీతికరమైన మాసంగా భావించే కార్తీకంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తిపారవశ్యంలో మునిగిపోతున్నారు.ప్రతిరోజూ తెల్లవారుజామునే ఆలయాలకు చేరుకుంటున్న భక్తులు స్వామివారిని దర్శించుకొని అభిషేకాలు, అర్చనలు చేస్తున్నారు. ముఖ్యంగా శివాలయాల్లో రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, ప్రత్యేక హారతులు నిర్వహిస్తున్నారు. కార్తీక మాసంలో వచ్చే ప్రతి సోమవారానికి విశేష ప్రాధాన్యం ఉండటంతో ఆ రోజుల్లో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలకు తరలివస్తున్నారు.

దీపారాధనకు ప్రత్యేక ప్రాధాన్యం...

కార్తీక మాసంలో దీపారాధనకు ఎంతో విశిష్టత ఉంది. సాయంత్రం వేళల్లో ఆలయ ప్రాంగణాల్లో దీపాలు వెలిగిస్తూ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. తులసికోట వద్ద దీపారాధన,శివాలయాల్లో దీపాలు వెలిగించడం,ఉపవాస దీక్షలు చేపట్టడం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తులు ఆచరిస్తున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక దీపోత్సవాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

నెల రోజుల పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు..

కార్తీక మాసం సందర్భంగా ఆలయాల్లో నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు,అభిషేకాలు,భజనలు,హరినామ సంకీర్తనలు నిర్వహించనున్నారు. కుటుంబ సభ్యుల ఆయురా రోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని భక్తులు స్వామివారిని ప్రార్థిస్తున్నారు. కార్తీక మాసం ఆధ్యాత్మికతతో పాటు భక్తుల్లో ఐక్యత,ధార్మిక చింతనను పెంపొందిస్తుందని పలువురు పేర్కొంటున్నారు. మండలంలోని ఆలయాలు భక్తుల రాకతో రానున్న రోజుల్లో మరింత సందడిగా మారనున్నాయి.

సీఎం రేవంత్ రెడ్డి ప్రజా జీవితం..యువకులకు ఆదర్శం

చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 9 : అంచలంచెలుగా ఎదిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా జీవితం యువకులకు ఆదర్శమని మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ రావు అన్నారు.ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పట్టణ,మండల,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో ఆయన పాత్ర పోషించారని కొనియాడారు. ప్రజల జీవన విధానం ,కుల గణన చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ మహానగరాన్ని తీర్చిదిద్దేందుకు మూసి ప్రక్షాళన చేపట్టాలని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు,రైతులకు రుణమాఫీ, గృహ జ్యోతి కింద 200 యూనిట్లు ఉచిత విద్యుత్,మహిళలకు 500 రూపాయలకు సిలిండర్, ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాలను అమలు చేసి ప్రజలకు మేలు చేశారని తెలిపారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగ నియమాకాలను చేపట్టి విద్యా వ్యవస్థను బలోపేతం చేశారన్నారు.ఈ కార్యక్రమమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేంధర్,ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి,సింగిల్



విండో చైర్మన్ తంగెళ్ల రమేష్, ఏనుగుమల్లారెడ్డి,మరిపెల్లి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, ఏఎంసిసైస్ చైర్మన్ గుజ్జుల మోహన్ రెడ్డి,సర్పంచ్ లు నీరటి శ్రీనివాస్,బెజ్జంకి మోహన్,కో అప్షన్ ఇర్ఫాన్,నాయకులు కోల శ్రీనివాస్,మోర హన్మండ్లు,అచ్చుత్య రావు,గన్నె రాజారెడ్డి,బాపురపు నర్సయ్య,మ్యాకల కాంతారావు,మున్ను,మహేందర్ బాబు,అల్లే పురుషోత్తం,సుధావేణి మురళి,కొట్టూరి రవిందర్,రాజేశం, సామల్ల వేణు,గట్టుపల్లి నరేష్,బొద్దుల శివకుమార్,కాశవేని రాజేష్,ఆరే శ్రీనివాస్, లక్ష్మీనారాయణ,భూమేష్, అనుపురం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ మేసా డివిజన్ నూతన కమిటీ ఏర్పాటు



చురకలు ప్రతినిధి,కోరుట్ల,నవంబర్ 9 : తెలంగాణ స్టేట్ మైనారిటీ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ (టీఎస్ మేసా) ఆధ్వర్యంలో కోరుట్ల డివిజన్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. జగిత్యాల జిల్లా స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎం.డి. ఫసీఉద్దీన్ షకీల్ పర్యవేక్షణలో కమిటీని ఎన్నుకున్నారు.మైనారిటీ ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ,సమస్యల పరిష్కారం, పరస్పర ఐక్యతే లక్ష్యమని షకీల్ తెలిపారు.గౌరవ అధ్యక్షులు -ఎస్.కె. ముఖ్తారుద్దీన్,అధ్యక్షులు – ఎం.డి. హమీదుల్లా ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ – ఎం.డి. సిరాజ్, అసోసియేట్ ప్రెసిడెంట్ – ఎం.డి. మొయిజుద్దీన్, ప్రధాన కార్యదర్శి – ఎం.డి. ఆమెర్ సోహైల్, అదనపు ప్రధాన కార్యదర్శి – ఎం.డి. రహమత్ అలీ, కోశాధికారి – ఎం.డి. ఖాలిద్ తదితరులు ఎన్నికయ్యారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం తెలిపింది.

జిపి భవన నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు

చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 9 : మల్లాపూర్ మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం వి.బి.జి. రాంజీ పథకం కింద రూ.30 లక్షలు జువ్వాడి నర్సింగరావు చొరవతో నిధులు మంజూరైనట్లు సర్పంచ్ కనుముల వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి నూతన పంచాయతీ భవనం మంజూరు చేయించేందుకు కృషి చేసిన జువ్వాడి నర్సింగరావుకు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కాగా నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు కావడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

గోదూరులో బేబీ కిట్ల పంపిణీ ప్రారంభం



చురకలు విలేకరి
ఇబ్రహీంపట్నం, నవంబర్ (09) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదూరు గ్రామంలో పుట్టిన ప్రతి బిడ్డకు బేబీ కిట్ అందించే కార్యక్రమాన్ని సోమవారం సర్పంచ్ బండి రాజేష్ ప్రారంభించారు.ఈ కిట్‌లో బేబీ క్యారియర్, మెత్తటి పరుపుతో కూడిన దోమతెర, చుట్టూ రక్షణ అంచులు కలిగిన గుండ్రటి బేబీ బెడ్‌ను అందిస్తున్నారు.నవజాత శిశువుల సంరక్షణకు ఉపయోగపడేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వడ్డీ రహిత రుణాలతో చిన్న వ్యాపారులకు చేయూత



చురకలు ప్రతినిధి,కోరుట్ల,నవంబర్ 9 : పేద, మధ్యతరగతి ప్రజలు, చిన్న వ్యాపారుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సేవామ్యాక్స్ మైక్రో ఫైనాన్స్ పనిచేస్తోందని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ, ఏపీతో పాటు దేశవ్యాప్తంగా 6 బ్రాంచీలు ఉన్నాయని, తెలంగాణ, కర్ణాటకలో 1.25 లక్షల మంది సభ్యులు ఉన్నారని, నిజామాబాద్ బ్రాంచ్ అతిపెద్ద బ్రాంచ్ గా ఉందని వివరించారు. చిరు వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారులు, పాన్ షాపులు, జ్యూస్ సెంటర్ల వారికి 8 వాయిదాల పద్ధతిలో రుణాలు ఇస్తున్నామని తెలిపారు. లక్ష రూపాయల రుణానికి 6 నెలలకు రూ.4 వేలు, 3 నెలల్లో చెల్లిస్తే రూ.2 వేలు సర్వీస్ చార్జీ మాత్రమే తీసుకుంటామని, ఇది నిర్వహణ ఖర్చుల కోసమేనని పేర్కొన్నారు.

మున్నూరుకాపు విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్

-రాష్ట్ర సెక్రటరీ జెనరల్ హరి అశోక్ కుమార్



చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 9 : తండ్రి, సంరక్షకుడిని కోల్పోయిన 1వ తరగతి నుంచి పీజీ వరకు చదువుతున్న మున్నూరుకాపు విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ హైదరాబాద్ కాచిగూడ మున్నూరు కాపు విద్యార్థివసతి గృహం కార్యనిర్వహణ అధికారి జి రాజన్న ప్రకటన చేసినట్లు తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రెటరీ జనరల్ హరి అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన జగిత్యాల పట్టణ పటేండ్ల వాడలో హరి నర్సయ్య పటేల్, పుప్పాల నారాయణ పటేల్ స్మారక భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఈ నెల 6వ తేది నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుండ గా డిసెంబర్ 6 వ తేదీ వరకు అందజేయవచ్చన్నారు. వివరాలకు సెల్ నెంబర్. 9491627404లో సంప్రదించండన్నారు.పరీక్షల్లో మెరిట్ సాధించిన మున్నూరు కాపు విద్యార్థులు దరఖాస్తులు చేసుకుంటే ప్రతిభా పురస్కారాలు అందజేస్తామని మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం కార్యనిర్వహన అధికారి రాజన్న ప్రకటించినట్లు సమాచారం కోసం తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రటరీ జెనరల్ హరి అశోక్ కుమార్ తెలిపారు.2025-2026 విద్యా సంవత్సరంలో ఎస్ ఎస్ సీ నుంచి పీజీ వరకు మెడిసిన్, ఇంజినీరింగ్,ఫార్మసీ తదితర ప్రొఫెషనల్ కోర్సుల్లో 80శాతానికి పైగా మార్కులతో పాస్ అయిన విద్యార్థులు అర్హులు. దరఖాస్తు ఫారంను మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకో వచ్చని,వివరాలకు ఫోన్ నెంబర్. 040-24658160 లో సంప్రదించండని హరి అశోక్ కుమార్ మున్నూరు కాపు విద్యార్థులకు సమాచారం కోసం తెలిపారు.

సీనియర్ సిటిజెన్ల దీపావళి సమ్మేళనం



చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 9 : తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో దీపావళి పండుగ సందర్భంగా సీనియర్ సిటిజెన్ల దీపావళి సమ్మేళనం జరుపుకున్నారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ భారతీయతకు నిలువు టద్దంలా నిలిచే దీపావళి పండుగ అంటే చీకటిపై వెలుగుకు, చెడుపై మంచికి ఇది విజయ సంకేతమన్నారు. దీపావళి వెలుగుల్లో అంతకన్నా మించిన బంధాలు, అనుబంధాల స్మరణలు ప్రతిఫలిస్తుంటాయిన్నారు. అనంతరం జిల్లా నుంచి వెళ్లి వివిధ నగరాల్లో స్థిరపడి పండుగ సందర్భంగా హరి అశోక్ కుమార్ ఆహ్వానం మేరకు పుట్టి పెరిగిన జగిత్యాల లో చిన్న నాటి స్నేహితులను కలవడానికి వచ్చిన వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన సీనియర్ సిటిజెన్లను హరి అశోక్ కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, పూసాల అశోక్ రావు, ఉపాధ్యక్షులు ఎం.డి. యాకూబ్, కొయ్యడ సత్యనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొబ్బాటి కరుణ,ధర్మపురి అధ్యక్షులు కండ్ల గంగాధర్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం,బుగ్గారం కార్యదర్శి దుబ్బేశం, జగిత్యాల పట్టణ అధ్యక్షులు మానాల కిషన్, సింగం గంగాధర్, భాస్కర్, పుప్పాల నర్సింగారావు, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 9 : ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. ప్రసూనాంబ, డిఆర్ఓ కె. వైప్రసాద్, ఆర్డీవో లు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహ రావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆడువాల జ్యోతి లక్ష్మణ్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 9 : జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా జగిత్యాల పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ నియమితులయ్యారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, జిల్లాలో మహిళా కాంగ్రెస్ బలోపేతానికి, మహిళల రాజకీయ చైతన్యానికి కృషి చేస్తానని జ్యోతి లక్ష్మణ్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా అధ్యక్షుడు గాజంగి నందయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

శాతవాహన విశ్వవిద్యాలయ

పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థుల ఫిర్యాదు

-అక్రమ తవ్వకాలు, చెట్ల నరికివేతపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 9 : శాతవాహన విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో అభివృద్ధి పనుల పేరుతో జరుగుతున్న భారీ తవ్వకాలు, మట్టి తరలింపు, ఎన్నో ఏళ్ల నాటి చెట్ల నరికివేతపై విశ్వవిద్యాలయ విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శాతవాహన విశ్వవిద్యాలయ విద్యార్థులుఎ స్.యు. జేఏసీ చైర్మన్: కారికే మహేష్,ఎస్.యు. అధ్యక్షుడు: కేశవ్,ఏఐఎస్ఎఫ్ కన్వీనర్: శివాజీ, లక్ష్మణ్ సాయి,ఎస్.యు. ఉపాధ్యక్షుడు: శ్రీధర్,ఎస్.యు. లైబ్రరీ ఇన్‌చార్జ్: శంకర్,ఎస్.యు. ప్రధాన కార్యదర్శి: ప్రవీణ్,ఎస్.ఎఫ్.ఐ ఉపాధ్యక్షుడు: ఓంప్రకాష్ లు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.గాలరీ, లా కళాశాల,సింథటిక్‌ట్రాక్ వంటి అభివృద్ధి పనుల పేరుతో సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో పది అడుగుల కంటే ఎక్కువ లోతుగా భారీగా తవ్వకాలు చేపట్టి,విలువైన మట్టిని మరియు చెట్లను తొలగిస్తున్నట్లు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చర్యల వల్ల విశ్వవిద్యాలయ సహజ పర్యావరణం,పచ్చదనం తీవ్రంగా దెబ్బతింటున్నాయి.గతంలోవిశ్వవిద్యాల య క్యాంపస్‌లో జాతీయ పక్షి నెమళ్లతో పాటు అనేక రకాల పక్షులు, వన్యప్రాణు లు తరచుగా కనిపించేవి.ప్రస్తుతం జరుగుతున్న తవ్వకాలు,చెట్ల తొలగింపు కారణంగా వాటి సహజ ఆవాసాలు దెబ్బతిని,నెమళ్లు,ఇతర పక్షులు కనిపించడం కూడా గణనీయంగా తగ్గిపోయిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు కలెక్టర్‌కి మరియు అటవీ శాఖ అధికారులకు అధికారికంగా ఫిర్యాదు అందజేశారు.తవ్వకాల అనుమతులు,మట్టి తరలింపు,చెట్ల నరికివేతకు సంబంధించిన అనుమతులు,వాల్టాచట్టం ఇతర పర్యావరణ నిబంధనల ఉల్లంఘనలు జరిగాయా అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. అభివృద్ధి పేరుతో విశ్వవిద్యాలయ పచ్చదనాన్ని,సహజ వనరులను,వన్య ప్రాణుల ఆవాసాలను నాశనం చేయడం సమంజసంకాదని విద్యార్థులు పేర్కొన్నారుఅధికారులు తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి,బాధ్యులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నిరుపేద కుటుంబాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్

చురకలు ప్రతినిధి హుజూరాబాద్, నవంబర్ 9 : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని హుజూరాబాద్ పట్టణంలోని ఐదో వార్డులో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఐదో వార్డు కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన చోడమల్ల రాధ ఇంటిని హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రోంటాల సుహాసిని సందర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితులను తెలుసు కున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పేద కుటుంబంలో వెలుగులు నింపే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. రాధ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఐదో వార్డు కౌన్సిలర్ సొల్లు సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషన్, మేనేజర్ భూపాల్ రెడ్డి, కిరణ్, వార్డు అధికారి ఆర్. మొగిలి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొల్లు బాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
-66 దరఖాస్తుల స్వీకరణ



చురుకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 09 :

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులను ఆదేశించారు.సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుంచి వినతులు, దరఖాస్తులు స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మొత్తం 66 దరఖాస్తులు స్వీకరించారు.

ఆర్డీఓ కార్యాలయాల్లో 7 దరఖాస్తులు

సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఐదు దరఖాస్తులు, వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో రెండు దరఖాస్తులు అందాయి. వీటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించి పరిష్కరించాలని ఆదేశించారు.

మండలాల వారీగా దరఖాస్తులు

జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండలాల వారీగా బోయినపల్లిలో 2, ఇల్లంతకుంటలో 5, గంభీరావుపేటలో 5, ముస్తాబాద్‌లో 6, రుద్రంగిలో 1, తంగళ్లపల్లిలో 3, వీర్నపల్లిలో 2, వేములవాడ రూరల్‌లో 2, ఎల్లారెడ్డిపేటలో ఒక దరఖాస్తు వచ్చాయి. చందుర్తి, కోనరావుపేట, వేములవాడ అర్బన్ మండలాల్లో ఒక్క దరఖాస్తు కూడా అందలేదు. ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కార్మికులపై అదనపు పని భారం తగ్గించాలని వినతి



చురకలు ప్రతినిధి మంథని, నవంబర్ 9 : ఆర్టీసీ కార్మికుల పైన అదనపు పని భారం తగ్గించాలని, డ్రైవర్లు, కండక్టర్ల ఆరోగ్య ని కాపాడాలని తెలంగాణ ఆర్టీసీ వర్కర్ యూనియన్ కార్మికులు కలిసి డిపో మేనేజర్ జ్ఞానేశ్వర్ కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఇటీవల సవరించిన సర్వీస్ రూట్లో సుమారు 50 కిలోమీటర్ల మేర అదనపు పనిభారం డ్రైవర్లు కండక్టర్లపై పడుతుందని యూనియన్ పేర్కొంది. అదనపు పని భారం వలన తీవ్ర అలసట, అనారోగ్యపు సమస్యలు తలెత్తుతాయని కార్మికులు పేర్కొన్నారు. వెంటనే యాజమాన్యం స్పందించి అదనపు పనిభారం నుండి కార్మికులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఎంయూ అధ్యక్షులు ఖాదర్, టిఎంయూ డిపో కార్యదర్శి వేల్పుల చంద్రమౌళి, గౌరవ అధ్యక్షులు ఐలి ప్రసాద్, టిఎంయూ సభ్యులు, తోటి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



చురకలు పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,కమాన్‌పూర్ నవంబర్ 9 : విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే తత్వం, పరిశీలనా శక్తిని పెంపొందించడమే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్-2026 వాల్ పోస్టర్‌ను సోమవారం ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రామ్‌రెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీధర్, సురేందర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా నిత్యజీవితంలోని అంశాలను శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషించాలని సూచించారు. మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ హేతుబద్ధమైన ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ పరీక్షలో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జనరల్ సెక్రటరీ జనగామ శ్రీవిష్ణు, జిల్లా ఉపాధ్యక్షుడు అరెల్లి లక్ష్మణ్, కార్యదర్శులు కె. లక్ష్మణ్, తీట్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

యు డైస్ ప్లస్ డేటాను పూర్తి చేయాలి



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 9 : యూడైస్ ప్లస్ డేటాను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కచ్చితమైన,స్పష్టమైన,పూర్తి సమాచారంతో సకాలంలో పూర్తి చేయాలి అని సమగ్ర శిక్ష ప్లానింగ్ కో-ఆర్డినేటర్ సి.హెచ్ మల్లేష్ గౌడ్ అన్నారు.జిల్లాలోని అన్నీ యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రస్తుత 2026-27 విద్యా సంవత్సరానికి గాను యూడైస్ ప్లస్ డేటాను కచ్చితమైన,పూర్తి సమాచారంతో సకాలంలో పూర్తిచేయాలని సమగ్ర శిక్ష జిల్లా సమన్వయకర్త చేపూరి మల్లేష్‌గౌడ్ అన్నారు.ఈ మేరకు సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు పెద్దపల్లిలో మండల రిసోర్స్ బృందాల కు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన డైస్ ప్రాధాన్యతను వివరించారు. ప్రతి పాఠశాల మౌళిక వసతుల స్థితిగతులను పూర్తిస్థాయిలో ప్రతిబింబించే విధంగా కచ్చితమైన సమాచారాన్ని డైస్ ఫార్మట్‌లో పూరించాలన్నారు.విద్యార్థుల,ఉపాధ్యాయుల వివరాలను కూడా సరిచూడాలన్నారు . ప్రధానోపాధ్యాయులు పూర్తి చేసిన ప్రతి ఫార్మట్ ను మండల బృందం పూర్తి స్థాయిలో కచ్చితంగా పరిశీలించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నీ మండలాల విద్యాధికారులు,రిసోర్స్ ఉపాధ్యాయులు, ఎం.ఐ.ఎస్ కో -ఆర్డినేటర్స్, విషయ నిపుణులు పి.శంకర్,రవీందర్,యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

శివపరాశక్తి పీఠంలో వైభవంగా విశేష అభిషేకాలు

-భక్తిశ్రద్ధలతో స్వామివారికి సప్త హారతులు.. భక్తులకు అన్నదానం



చురకలు ప్రతినిధి

ఎల్లారెడ్డిపేట నవంబర్ 09 : పవిత్ర సోమవారం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లోని శ్రీ శివపరాశక్తి పీఠంలో పరమశివునికి విశేష పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారికి పంచామృతాలు, గంధం, విభూతితో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పరమశివునికి ప్రత్యేకంగా సప్త హారతులు సమర్పించగా పీఠం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది.పూజా కార్యక్రమాల అనంతరం పీఠానికి విచ్చేసిన భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ మనోహర్ రాజు గురూజీ భక్తులకు ఆశీస్సులు అందజేశారు.పరమశివుని కరుణాకటాక్షాలు భక్తులందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

మహిళా సమైక్య సంఘ భవనాలకు భూమిపూజ

-రూ.20 లక్షలతో రెండు భవనాల నిర్మాణం





చురకలు ప్రతినిధి,రాజన్న సిరిసిల్ల నవంబర్ 09 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న రెండు మహిళా సమైక్య సంఘాల భవనాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో మహిళాసాధికారత దిశగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించి,స్వయం ఉపాధి ద్వారా స్వావలంబన పొందేలా ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు.మహిళా సంఘాల బలోపేతానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో భాగంగానే ఈ భవనాల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.



దళిత సర్పంచ్ కుటుంబంపై దుర్భాషలను సహించేది లేదు

-మాదిగ యువ శక్తి ఫౌండర్& చైర్మన్ ఆసంపల్లి శ్రీనివాస్

-24 గంటల్లో అరెస్ట్ చేయాలని మాదిగ యువ శక్తి కోర్ కమిటీ, న్యాయవాదుల డిమాండ్



చురకలు ప్రతినిధి మంథని,

నవంబర్ 9 : మంథని మండల పరిధిలోని పుట్టపాక గ్రామానికి చెందిన సర్పంచ్ కన్నూరి రాజబాబు, ఆయన కుటుంబ సభ్యులపై నగరంపల్లి ఉపసర్పంచ్ పోరెడ్డి తిరుపతి రెడ్డి దుర్భాషలాడి, కులం పేరుతో అనుచిత వ్యాఖ్యలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ పుట్టపాక ప్రధాన రహదారిపై నిరసనకారులు భారీ రాస్తారోకో నిర్వహించారు. ఇదే క్రమంలో బాధిత కుటుంబాన్ని మాదిగ యువ శక్తి కోర్ కమిటీ సభ్యులు, న్యాయవాదులు, దళిత సంఘాల నాయకులు పరామర్శించి, వారికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాదిగ యువ శక్తి ఫౌండర్ ఁ చైర్మన్ ఆసంపల్లి శ్రీనివాస్‌వాసు మాట్లాడుతూ.. పుట్టపాక గ్రామానికి చెందిన కన్నూరి అభిరామ్ విద్యాధర్ ఆదివారం సాయంత్రం మంథని పట్టణం నుంచి బైక్ పై వస్తున్న క్రమంలో, పోరెడ్డి తిరుపతి రెడ్డి, వీరారెడ్డి, కన్నూరి తిరుపతి ప్రయాణిస్తున్న కారుతో ప్రమాదకరంగా ఢీకొట్టే ప్రయత్నం చేశారని తెలిపారు. ఈ విషయమై తమ బంధువైన కన్నూరి తిరుపతిని పుట్టపాకలో "ఎందుకు ఇలా ప్రమాదానికి గురిచేస్తున్నారు?" అని ప్రశ్నించగా, పోరెడ్డి తిరుపతి రెడ్డి ఫోన్ లాక్కుని విచక్షణారహితంగా కులం పేరుతో కుటుంబ సభ్యులతో కలిపి తీవ్రంగా దూషించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు బూడిద మల్లేష్, పెద్దెల్లి ప్రకాష్ మాట్లాడుతూ..గతంలో రౌడీషీట్ కలిగి ఉన్న తిరుపతి రెడ్డిపై పోలీస్ శాఖ వెంటనే స్పందించి 24 గంటల్లోగా చట్టపరంగా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.బాధితునికి మద్దతుగా న్యాయవాదులు,ప్రజా ప్రతినిధులు తరలివచ్చినట్లు తెలిపారు.మాదిగ సామాజిక వర్గాన్ని భయభ్రాంతులకు గురిచేసే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశంలో పౌరులందరికీ సమాన హక్కులు ఇచ్చినప్పటికీ, ఇప్పటికీ కుల వివక్ష ఇంకా కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతటి శక్తులైనా చట్టం ముందు సమానమేనని స్పష్టం చేశారు. స్థానిక రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ వెంటనే జోక్యం చేసుకుని పోలీస్ శాఖకు తగిన ఆదేశాలు ఇవ్వాలని, ఘటనకు కారకులైనా వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీతో పాటు హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని, లేనిపక్షంలో ముఖ్యమంత్రి, గవర్నర్‌లకు ఫిర్యాదు చేయడంతో పాటు నియోజకవర్గవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహా యువ ఫౌండర్ ఁ చైర్మన్ ఆసంపల్లి శ్రీనివాస్, వాసు, సీనియర్ న్యాయవాదులు బూడిద మల్లేష్, పెద్దెల్లి ప్రకాష్, అడ్వకేట్ అడ్వైసర్ ఆసంపల్లి రవి, అడ్వకేట్ ఇరుగురాల సంతోష్, గడ్డం సునీల్ కుమార్, సీనియర్ దళిత నాయకులు, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ బూడిద రాజన్న, ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామకాలలో 'రోస్టర్' విధానాన్ని సవరించాలి

-తెలంగాణ మాల మహానాడు



చురకలు ప్రతినిధి హుజురాబాద్

నవంబర్ 9 : ప్రభుత్వ ఉద్యోగ భర్తీలో ఎస్సీ (రాజ) వర్గీకరణ సందర్భంగా అమలు చేస్తున్న 'రోస్టర్' విధానం వల్ల ఎస్సీలోని మెజార్టీ కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని 'తెలంగాణ మూల మహానాడు'జిల్లా శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు.తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు చేపట్టిన 20 ఉద్యోగ నోటిఫికేషన్లలోని అవకాశాలు, ఉద్యోగ భర్తీ విధానం వల్ల ఎస్సీ వర్గాల్లోని మెజార్టీ కులాలకు తీరని నష్టం జరుగు తోందని వారు పేర్కొన్నారు.ఉద్యోగ, ఉపాధి,విద్య తదితర ప్రభుత్వ నియామకాలన్నింటి లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గాల ఏబిసిడి వర్గీకరణ నేపథ్యంలో ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన రోస్టర్ విధానం అశాస్త్రీయంగా ఉందని, దీనిని వెంటనే సవరించాలని వారు డిమాండ్ చేశారు. అప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని కోరుతూ ఈ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మూల మహానాడు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కాడె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ

2వ వార్షికోత్సవ వేడుకలు



చురకలు ప్రతినిధి హుజురాబాద్

నవంబర్ 9 : సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను హుజురాబాద్ మండల పరిధిలో ఘనంగా నిర్వహించారు. సంస్థ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ , రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆదేశాల మేరకు నియోజకవర్గ అధ్యక్షుడు తిరగమల్ల నాగార్జున ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా ఎంపీడీవో తహసిల్దార్ సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ప్రజా చైతన్యమే ప్రధాన లక్ష్యం:

ఈ సందర్భంగా సంస్థ గత రెండు సంవత్సరాలుగా చేపట్టిన ప్రజా చైతన్య కార్యక్రమాలు, సమాచార హక్కు చట్టం-2005 అమలు, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అవినీతి నిర్మూలన, అధికారుల జవాబుదారీతనం వంటి కీలక అంశాలపై చర్చించారు. సామాన్య పౌరుడి చేతిలో సమాచార హక్కు చట్టం ఒక శక్తివంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని అవినీతికి వ్యతిరేకంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

"పల్లెకో ప్రతినిధి -- ప్రతి గ్రామానికి ఒక ప్రతినిధి" కార్యక్రమం:

సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి, ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించడం, ప్రజా సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూస్తామని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల గొంతుకగా నిలిచి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సంస్థను మరింత బలోపేతం చేస్తూ మరిన్ని ప్రజా ప్రయోజన కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు తిరగమల్ల నాగార్జున, జిల్లా కన్వీనర్ బండ నరేందర్, హుజురాబాద్ మండల కన్వీనర్ పిట్ట శ్రీనివాస్, సైదాపూర్ మండల అధ్యక్షుడు చింత కుమారస్వామి, కేశవపట్నం మండల అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, కృష్ణ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

గోండు, ఆదివాసీల సంప్రదాయాలకు

అద్దం పట్టిన దీపావళి వేడుకలు

-జగన్నాథ్‌పూర్‌లో అంగరంగ వైభవంగా హేత్మ గుస్సాడ్ దండారి ఉత్సవాలు





చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 9 : దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామంలో గోండు ఆదివాసీలు తమ ఆరాధ్య దైవమైన హేత్మను సంప్రదాయబద్ధంగా పూజిస్తూ గుస్సాడి దండారి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు, నెమలి ఈకల అలంకరణలు, దప్పుల మోతలు,ప్రత్యేక వేషధారణలతో సాగిన గుస్సాడి నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆదివాసీల ఆధ్యాత్మిక విశ్వాసాలు, పూర్వీకుల ఆచారాలు, సంస్కృతి సంప్రదాయాలకు ఈ వేడుకలు అద్దం పట్టాయి.ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌కు చెందిన 'నేను సైతం ఛాయాచిత్ర ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ' అధినేత రామకృష్ణ చారి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం గ్రామాన్ని సందర్శించి ఉత్సవాల్లో పాల్గొంది.ఆదివాసీల అపురూపమైన సంస్కృతి, సంప్రదాయాలను అభినందిస్తూ గ్రామ పెద్దలు,సర్పంచ్ పరచ శంకర్, పాలకవర్గ సభ్యులు,సిబ్బందిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పరచ శంకర్ మాట్లాడుతూ, తమ కులదైవమైన హేత్మను తాతముత్తాతల కాలం నుంచి వస్తున్న ఆచారాల ప్రకారం భక్తిశ్రద్ధలతో పూజిస్తున్నామని, గ్రామస్తులంతా ఐకమత్యంతో సంప్రదాయాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. తమ సంస్కృతి, ఆచారాలకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చి, ఉత్సవాల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఆదివాసీల కళలు, సంస్కృతి,సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నేను సైతం ఛాయాచిత్ర డైరెక్టర్ కె. ప్రభాకర్ రెడ్డి, ఫ్యాక్టల్టీ ఇరుకుల వీరేశం నేత, సీనియర్ ఛాయాచిత్రకారుడు దురిశెట్టి శ్రీనివాస్, వరంగల్ ఇంద్రారెడ్డి, మ్యాన మనోహర్, తూర్పాటి సత్యనారాయణ, వడ్లూరి రవీందర్, వెంకట్రావుపేట సర్పంచ్ వెంకటేష్ పాలకవర్గ సభ్యులు, కుల పెద్దలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం

- నవంబర్ 14న మెట్ పల్లి లో మెగా జాబ్ మేళా
- ఈసారి మరింత మందికి ఉపాధి కల్పించే లక్ష్యం
- నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో గోడప్రతులు, వాల్ పోస్టర్లతో విస్తృత ప్రచారం
- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహణ



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం, నవంబర్ (09) : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మరో ముందడుగు వేశారు. గతంలోనూ నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళా నిర్వహించిన ఆయన,తాజాగా మరోసారి భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 14న మెట్‌పల్లిలోని వెంకట్ రెడ్డి గార్డెన్స్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు జాబ్ మేళా జరగనుంది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంపెనీల్లో 1,000కు పైగా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువతకు అందుబాటులోకి తీసుకురానున్నారు.

గతంలోనూ జాబ్ మేళా,మరోసారి ఉపాధికి బాటలు..

నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న ఉద్యోగ సమస్యలను గుర్తించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ గతంలోనూ జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రయత్నం చేశారు.తాజాగా మరోసారి మెగా జాబ్‌మేళా నిర్వహించేందుకు ముందుకు రావడం యువతకు ప్రాధాన్యతనిస్తున్నారనే విషయాన్ని తెలియజేస్తోంది. చదువులు పూర్తిచేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ప్రముఖ కంపెనీల్లో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.స్థానికంగానే ఉద్యోగ అవకాశాల సమాచారం,కంపెనీల ప్రతినిధులను అందుబాటులోకి తీసుకురావడం ఈ జాబ్ మేళా ప్రత్యేకతగా నిలవనుంది.

గ్రామగ్రామాన గోడప్రతులతో విస్తృత ప్రచారం..

జాబ్ మేళా సమాచారం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని నిరుద్యోగ యువతకు చేరాలనే లక్ష్యంతో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం,మల్లపూర్,కోరుట్ల, మెట్ పల్లి అన్ని గ్రామాల్లో గోడప్రతులు, వాల్ పోస్టర్ల ద్వారా ప్రచారం చేపట్టారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పోస్టర్లు ఏర్పాటు చేసి జాబ్ మేళా తేదీ, సమయం, వేదిక, విద్యార్హతల వివరాలను ప్రజలకు తెలియజేస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని యువత సైతం ఈ అవకాశాన్ని గుర్తించి జాబ్ మేళాలో పాల్గొనేలా అవగాహన కల్పిస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో చేపట్టిన ఈ ప్రచారం ద్వారా ప్రతి గ్రామానికి ఉద్యోగ సమాచారం చేరవేయడంపై దృష్టి సారిస్తున్నారు.

పదో తరగతి నుంచి బీటెక్ వరకు అవకాశం..

ఈ మెగా జాబ్ మేళాలో పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు పాల్గొనవచ్చు. హైదరాబాద్‌లోని ప్రముఖ కంపెనీల్లో 1,000కు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉండనున్నాయి. వివిధ విద్యార్హతలు, నైపుణ్యాలు కలిగిన అభ్యర్థులకు తమ అర్హతలకు అనుగుణంగా ఉద్యోగాలు పొందే అవకాశం లభించనుంది. ఉద్యోగాల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లి అవకాశాల కోసం అన్వేషించే అవసరం లేకుండా నియోజకవర్గ కేంద్రంలోనే కంపెనీల ప్రతినిధులను కలిసే అవకాశం ఏర్పడనుంది.

ఆధార్ కార్డు, సీవీ తప్పనిసరి...

జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, బయోడేటా (సీవీ) తప్పనిసరిగా వెంట తీసుకురావాలి. మరిన్ని వివరాల కోసం 7893636313, 9459221335 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. పోస్టర్‌లోని క్యూఆర్ కోడ్ ద్వారా కూడా వివరాలు తెలుసుకోవచ్చు.

నిరుద్యోగుల్లో కొత్త ఆశలు...


నియోజకవర్గ స్థాయిలోనే 1,000కు పైగా ఉద్యోగ అవకాశాలతో నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళాపై నిరుద్యోగ యువతలో ఆసక్తి నెలకొంటోంది. గతంలో నిర్వహించిన జాబ్ మేళాకు కొనసాగింపుగా మరోసారి ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం యువత భవిష్యత్తుకు కొత్త దిశానిర్దేశం చేయనుంది. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉద్యోగాలు సాధించాలని ఆశిస్తున్నారు.

యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ - ఎమ్మెల్యే కోరుట్ల

నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, వారు ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబాలకు అండగా నిలవాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు.గతంలోనూ నిరుద్యోగుల కోసం జాబ్ మేళా నిర్వహించామని, యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో మరోసారి మెగా జాబ్ మేళా ఏర్పాటు చేశాం. యువతలో ప్రతిభ, నైపుణ్యాలు ఉన్నప్పటికీ సరైన అవకాశాలు అందక ఇబ్బందులు పడుతున్న వారికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, తమ విద్యార్హతలకు తగిన ఉద్యోగాలు పొందేందుకు పెద్ద సంఖ్యలో హాజరుకావాలి.

హైమాస్ లైట్లు తీసేసి నెల...అమర్చేదెప్పుడు



చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 9 : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం శాఖాపూర్ మజీద్ వద్ద హైమాస్ లైట్లు తొలగించి నెల రోజులు గడిచినా తిరిగి అమర్చకపోవడంతో కాలనీ వాసులు చీకట్లో మగ్గుతున్నా రు. గత ప్రభుత్వ హయాంలో ఈ హైమాస్ లైట్లను ఏర్పాటు చేశారు.అట్టి లైట్స్ రిపేర్ కు రావడంతో దసరా పండుగ సందర్భంగా నూతన హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తామని జిపి వారు పాత లైట్లను తొలగించి నెల రోజులు కావస్తున్నా కొత్త హైమాస్ లైట్లుఏర్పాటు చేయ క పోవడంతో రాత్రి వేళల్లో ఇబ్బందిపడుతున్నట్లు కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వెంటనే నూతన లైట్స్ అమర్చాలని కోరుతున్నారు.

ఘనంగా నటి స్వరూప రాణి జన్మదిన వేడుకలు



చురకలు (పెద్దపల్లి జిల్లా ప్రతినిధి) కమాన్‌పూర్ నవంబర్ 9 : ప్రముఖ లఘు చిత్ర నటి స్వరూప రాణి జన్మదిన వేడుకలు గోదారి ఖనిలో అంగరంగ వైభవంగా జరిగాయి.ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని యూట్యూబ్ మరియు లఘు చిత్ర నటీనటులు దర్శకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సరూప రాణిచే కేక్ కట్ చేయించి తినిపించారు.అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా స్వరూప రాణి అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ సార్ సీనియర్ కళాకారుడు దామర శంకర్ వి6 శంకర్ కుమార్ పటేల్ డైరెక్టర్ రేఖ రెడ్డి రోజా రెడ్డి తిరుపతి చైతన్య రాణి బేబీ సమీక్ష తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి ఆవాసంలో అన్నదానం



చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 9 : జగిత్యాల ప్రముఖ వ్యాపారవేత్త, ఎల్ జి రామ్ హెల్త్ కేర్, వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ ఎల్ జి రామ్ మరియు వారి అల్లుడు పోరండ్ల ప్రభాకర్ జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని వాల్మీకి ఆవాసంలో విద్యార్థులకు అన్నదానం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ ఎల్. రమణ తండ్రి, బావ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆవాసంలో విద్యార్థులకు ఒకరోజు భోజన ఖర్చు అందజేసి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎల్ జి రామ్ సొసైటీ ద్వారా 35 వేల కుటుంబాలకు ఆరోగ్య, ప్రమాద బీమా చేయించి 6 వేల కుటుంబాలకు ఆరోగ్య బీమా, 20 కుటుంబాలకు ప్రమాద బీమా ద్వారా లబ్ధి చేకూర్చారని, టాక్సీ డ్రైవర్లకు బీమా, హెల్త్ క్యాంపులు, బ్లడ్ డొనేషన్ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారని నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్. శ్రీనివాస్, బిఆ ఎస్ పట్టణ అధ్యక్షులు అయిల్నేని వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ కోరుకంటి రాము, నాయకులు వొల్లెం మల్లేశం, వొల్లాల గంగాధర్, వనమాల నిరంజన్, కుడిక్యాల సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 9 : బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

భర్త వేధింపులు తట్టుకోలేక భార్య ఉరివేసుకుని ఆత్మహత్య



చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్,నవంబర్ 9 : కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్ల గ్రామంలో భర్త వేధింపులు తట్టుకోలేక భార్య ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది.రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలి పిన వివరాల ప్రకారం వివరాల్లోకి వెళితే..వరంగల్ జిల్లాకు చెందిన ఇమ్మడి ముత్తయ్య తన కుమార్తె శ్రావంతి (35)కి సుమారు 11 సంవత్సరాల క్రితం కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్ల గ్రామానికి చెందిన కొత్తూరి సంపత్ (42)తో వివాహం జరిపించారు.వివాహ సమయంలో సంపత్‌కు రెండు వాహనాలతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి రూ.8 లక్షల నగదు ఇచ్చారు.వీరికి ఇద్దరు కుమార్తెలు సంతానం.కొంతకాలం పాటు వీరి దాంపత్య జీవితం సజావుగా సాగినప్పటికీ,గత ఆరు నెలలుగా తన తండ్రి వద్ద ఉన్న ప్లాటును విక్రయించి డబ్బులు ఇవ్వాలని భర్త సంపత్ భార్య శ్రావంతిని వేధిస్తూ,తరచూ గొడవ పడుతూ శారీరకంగా కొట్టేవాడు. ఈ విషయాన్ని శ్రావంతి తన తండ్రి ముత్తయ్యకు తెలియజేయగా,ఆయన ఇరుకుల్ల గ్రామానికి వచ్చిపెద్దమనుషుల సమక్షంలో సంపత్‌కు నచ్చజెప్పి, కాపురం సజావుగా సాగించాలని సూచించారు.అయినప్పటికీ సంపత్ వేధింపులు కొనసాగించాడు.ఈ క్రమంలో భర్త వేధింపులు తట్టుకోలేక శ్రావంతి సోమవారం తెల్లవారుజామున సుమారు 5:30 గంటల నుంచి 8:00 గంటల మధ్యలో తన ఇంట్లో చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయం ఫోన్ ద్వారా తెలుసుకున్న మృతురాలి తండ్రి ముత్తయ్య వరంగల్ నుంచి వచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో తన కుమార్తె మృతదేహాన్ని పరిశీలించారు. తన కుమార్తె మరణానికి భర్త కొత్తూరి సంపత్ వేధింపులే కారణమని కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే సిఐ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, అక్కడే ఫిర్యాదు స్వీకరించి ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది.అనంతరం మృతదేహంపై శవ పంచనామా నిర్వహించి,మరణానికి గల ఖచ్చితమైన కారణాలు నిర్ధారించేందుకుపోస్టుమార్టం నిర్వహించడం జరిగింది.తదుపరి మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం మృతురాలి తండ్రి ఇమ్మడి ముత్తయ్యకు అప్పగించడం జరిగింది. ప్రస్తుతం నిందితుడు కొత్తూరి సంపత్ పరారీలో ఉన్నాడు.అతని ఆచూకీ కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. నిందితుడిని త్వరలో పట్టుకుని, కేసు దర్యాప్తులో వెల్లడయ్యే ఆధారాల మేరకు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ తెలిపారు.

నేత్ర పర్వంగా దీపాలంకరణలు

రాము కిష్టయ్య సంగన భట్ల



ధర్మపురి క్షేత్ర శ్రీలక్ష్మీ నర సింహ స్వామి దేవస్థానంలో దీపావళి పండువ వేడుకలను వైభవోపేతంగా సోమ వారం రాత్రి నిర్వహించారు. దీప మాలికలతో మహాలక్ష్మికి నీరాజనమిడే దినం కావడం చేత దీపావళి అని ఆశ్వయుజ కృష్ణ అమావాస్యకు పేరు. ఇది నరకలోక వాసులకు దీప ఆవళి కల్పించే దినం. హిందూ సంస్కృతికి,మత సాంప్రదా యానికి దీపావళి ఒక పర్వం ఒక చిహ్నం. రాక్షస రాజైన బలి చక్రవర్తి విష్ణువుచే పాతా ళానికి అణగదొక్క బడిన దినం. శ్రీరాముడు పట్టాభిషిక్తు డైన రోజిది. విక్రమ శక స్థాపకుడైన విక్రమార్క చక్రవర్తి పట్టాభిషిక్తుడు కావించబడిన దినమిది. చాంద్రమానం ప్రకారం చైత్ర శుద్ధ పాడ్యమి తెలుగు వారికి,సౌరమానం ప్రకారం మేష సంక్రమణం అరవ వారికి,బార్హస్పత్య మానం ప్రకారం ఆశ్వయుజ కృష్ణ అమావాస్య గుజరాతీయులకు సంవత్సరాది.భారతావనిలో హిందువులు ధనిక,పేద భేదం లేక చేసుకునే ప్రాముఖ్యమైన పండగ ఇది.లక్ష్మీదేవి ఈరోజు భూలోకానికి వచ్చి ఇల్లిల్లూ తిరుగు తుందని ప్రజల ప్రగాఢ విశ్వాసం. కొత్త పెళ్ళి కొడుకులను ఆహ్వానించి, విశేషంగా గౌరవించి, కట్న కానుకలను సమ ర్పించి, అతని రాకకు సంతోష సూచకంగా బాణా సంచా కాల్చడం పరిపాటి.మహాలయ పితృ పక్షమున స్వర్గం నుండి దిగివచ్చి భూలోకంలో తిరిగే పితృదేవతలు ఈనాడు తిరిగి పితృ లోకానికి ప్రయాణ మవుతుండగా, వారికి వెలుతురు చూపడానికి చేతులతో కాగడాలు పట్టుకుని ఆకాశంవైపు చూపాలని శాస్త్ర వచనం. ఆకాగడాలే నేడు మతాబులుగా మారాయి. దీపావళినాటి రాత్రి లక్ష్మీ పూజానంతరం నిద్ర పోకుండా ఉండి అర్ధరాత్రి దాటాక చేటలమీద కర్రలు కొట్టి, డిండిమం వాయించి లక్ష్మిని వీధుల వెంట సాగనంపడం శాస్త్రాదేశం.ఈ క్రమంలోనే అగ్గిపుల్లలు ,కాకర పత్తులు,దీపపు కడ్డీలు, చిచ్చుబుడ్లు,తారాజువ్వలు, చప్పుళ్ళుచేసే టపాకాయలు పేల్చుటగా మారింది. దీపావళి నాడు పాపక్షయార్థం సూర్యోదయానికి పూర్వమే తైలాభ్యంగన స్నాన మాచరించాలి.లక్ష్మిని పూజించాలి.దీప మాలికలుంచాలి. లక్ష్మీపూజ ఈనాడు ప్రధానమైనది. ఇళ్ళను శుభ్రపరిచి, పనికిరాని వస్తువులను పారేసి, లక్ష్మీ విగ్రహాన్ని అలంకరించి, బంగారు వస్తు వులు, నాణాలు విగ్రహం వద్ద ఉంచి పూజ చేస్తారు.దీపావళినాడు మాషపత్ర అంటే మినప ఆకులను తినాలని శాస్త్రాలు స్పష్ట పరుస్తున్నాయి. బ్రాహ్మణులు శాకాహారం ప్రాశస్త్యాన్ని గ్రహించాక మాంసానికి బదులు మిను ములు వాడుతూ వచ్చారని, పితృ కార్యాలలో మాష చక్రాలు (గారెలు) వాడుకలోకి వచ్చాయని భావన. ప్రాచీన సనాతన సాంప్రదాయాలకు అనాదిగా నిలయమైన ధర్మ పురి క్షేత్రంలో దీపావళి వేడుకలలో భాగంగా నిర్వహించిన ప్రధానాలయంలో సాంప్రదాయ రీతిలో సహస్ర దీపాలంకరణ,దీపారాధన నేత్ర పర్వంగా సాగింది. ముఖ్య అర్చకులు శ్రీనివాసా చార్య,ఆస్థాన వేద పండితులు రమేశ్ శర్మ మంత్రోచ్చారణల మధ్య ఈఓ శ్రీనివాస్,ప్రారంభించిన కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ శ్రీనివాస్ కిరణ్, అర్చకులు వేదపండితులు భక్తులు పాల్గొన్నారు.రాత్రి ప్రధానాల యాలైన శ్రీయోగానంద నారసింహ, శ్రీవేంకటే శ్వర, శ్రీరామలింగేశ్వరాల యాలలో దీపాలంకరణలు గావించారు. రాత్రి దేవస్థాన అద్దాల మండపంలో ప్రత్యేకంగా లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలొనరించారు.భక్తజనం ప్రత్యేక పూజాదులలో పాల్గొన్నారు. దీపావళి సందర్భంగా క్షేత్రంలోని దుకాణాలలో, వ్యాపార,వాణిజ్య సంస్థలలో,చిట్ ఫండ్స్, హోటళ్ళు, రైస్‌మిల్లులు,సిని మాహాళ్ళలో లక్ష్మీపూజలు నిర్వహించారు.ఏడాది లాభ నష్టాలను సరి చూసుకుని,కొత్త ఖాతాల ను ప్రారంభించ డానికి సిద్ధమైనారు. సత్య నారాయణ వ్రతాలను భక్తి శ్రద్ధలతో ఆచరించారు.ప్రతి ఇంటి ముందు సిరిసంపదలకు ఆదిదేవతయైన లక్ష్మీదేవిని ఆహ్వానిస్తూ, దీపాలను వెలిగించారు.పిల్లా పాపలతో కలిసి విందులారగించి,టపాకాయలను ఆనందోత్సాహాల మధ్య కాల్చారు.

ప్రజావాణి ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం

-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 9 : సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అందిన బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుపై సంబంధిత అధికారులతో విచారణ చేపట్టి, క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలిస్తామని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న నూకపెల్లి డబుల్ బెడ్ రూమ్ వద్ద జీవనోపాధి కొరకు టేల నడుపుతుంటే కొందరు అడ్డుకుంటున్నారని ఇచ్చిన దరఖాస్తు పరిశీలించి, మున్సిపల్ కమిషనర్ ను వివరణ కోరగా నూకపెల్లి డబుల్ బెడ్ రూమ్ వద్ద ఎలాంటి షాప్ లకు, టేలలకు అనుమతులు ఇవ్వలేదని తెలియజేశారు.బాధితురాలు ఫిర్యాదు పై పూర్తి వివరాలు సేకరిస్తామని పేర్కొన్నారు. విచారణలో వెల్లడయ్యే వాస్తవాల ఆధారంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రజల నుంచి అందే ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యం వహించకుండా పారదర్శకంగా విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తామని కలెక్టర్ తెలిపారు.

ఇంటింటా దీపావళి నోములు



-అమ్మవారికి ప్రత్యేక పూజలు

-మహిళల భక్తి శ్రద్ధలు

చురకలు (పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి)కమాన్ పూర్, నవంబర్ 9 : కమాన్ పూర్ మండలంలో దీపావళి పండుగ సందర్భంగా ఇంటింటా దీపావళి నోములు ఘనంగా జరిగాయి. మండలంలోని కమాన్‌పూర్,గుండారం, రొంపికుంట జూలపల్లి పేరా పల్లి కిష్టం పల్లె రాజాపూర్ పెంచికలపేట తదితర గ్రామాల్లో మహిళలు ఉదయాన్నే తలస్నానం చేసి,కొత్త బట్టలు ధరించి నోములు నోచుకున్నారు.ఇంటి ముంగిట్లో రంగురంగుల ముగ్గులు వేసి, మామిడి తోరణాలు కట్టి, దీపాలతో అలంకరించారు.లక్ష్మీదేవి ఫోటోకు పసుపు కుంకుమ,పూలు,పండ్లు, పాయసం,గారెలు, బూరెలు నైవేద్యంగా పెట్టి ప్రత్యేక పూజలు చేశారు.

నోముల విశిష్టత:

పెద్దలు చెబుతున్న ప్రకారం, దీపావళి నోములు నోచుకుంటే ఇంట్లో సిరిసంపదలు కలుగుతాయని, భర్త, పిల్లలు ఆయురారోగ్యాలతో ఉంటారని మహిళలు నమ్మకం. తల్లి నోము నోచిన తర్వాత కూతురికి, కోడలికి నోము తంతు అందజేయడం ఆనవాయితీగా వస్తోంది.అత్తగారు కోడలికి కొత్త చీర, పసుపు కుంకుమ ఇచ్చి ఆశీర్వదించారు. మండల కేంద్రంలోని ఆలయాల్లోకూడా భక్తుల రద్దీ కనిపించింది. సాయంత్రం ఇంటిల్లిపాది కలిసి దీపాలు వెలిగించి, టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకుని సంతోషంగా దీపావళిని జరుపుకున్నారు .రొంపి కుంట గ్రామం లో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహంలో దీపావళి వేడుకలు ఆనందంగా చేసుకున్నారు శ్రీధర్ బాబు చిత్రపటంతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు కమ్మగొని చౌదరి గౌడ్ పాల్గొనారు.

